# రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆదేశం
- మూడు నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లతో టెలీ కాన్ఫరెన్స్



జనగామ చౌరస్తా, నవంబర్ 1 : ఈ నెల 3వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను కోరారు. జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి మూడు నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ల స్వీకరణపై ఆయన టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ శుక్రవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్న నేపథ్యంలో చెక్ లిస్ట్ ప్రకారం కావాల్సిన భద్రతా ఏర్పాట్లక చర్యలు తీసుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారుల (ఆర్వో) కార్యాలయానికి వంద మీటర్ల దూరంలో బారికేడ్లు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు నామినేషన్లు వేసే అభ్యర్థుల బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, స్వీకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆర్వో కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంకు రోజువారి నివేదికలు పంపుటకు వెంటనే ప్రత్యేక అధికారిని నియమించాలని శివలింగయ్య ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఎన్నికల నోడల్ అధికారులు రంగాచారి, హుస్సేన్, చంద్రశేఖర్, ఇస్మాయిల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- అవినీతి కాంగ్రెస్, మతతత్వ బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పలు గ్రామాలు, తండాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక



నర్మెట : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి


పాలకుర్తి, నవంబర్1: బీఆర్‌ఎస్ విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీనారాయణపురం, ముత్తారం, పెద్ద తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్‌కు చెందిన సమ్మన్న, సోమయ్య, యాదగిరి, ముత్తారం, గుట్ట కింది తండా, హట్యాతండ, పెద్దతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వరంగల్ జిల్లా పర్వతగిరిలోని మంత్రి ఎర్రబెల్లి నివాసంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి మంత్రి దయాకర్‌రావు గులాబీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం కోసం పని చేయాలని కోరారు. ఎన్నికల అనంతరం ఆయా గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచిందన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

నర్మెట : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. మండలంలోని వెల్దండకు చెందిన ఉపసర్పంచ్, ముగ్గురు వార్డు సభ్యులు, హైస్కూల్ ఎస్‌ఎంసీ చైర్మన్ బుధవారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో స్థానిక సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. వీరిలో కాంగ్రెస్ నుంచి ఉపసర్పంచ్ శామంతుల రాజవ్వ, వార్డు సభ్యులు మంద యశోద కృష్ణారెడ్డి, కంతి జ్యోతి మహేందర్, పంతంగి భానుచందర్, హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ పులిగిల్ల లక్ష్మీరాజు, బీజేపీ మండల అధికార ప్రతినిధి మంద వాసురెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి బీఆర్‌ఎస్ కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీ కోఅప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కంతి రాజలింగం, నర్మెట గ్రామ అధ్యక్షుడు నక్కల రవి, ఇట్టబోయిన రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్

**బాల్దె కమలమ్మకు గులాబీ కండువా కప్పిన ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా**



కమలమ్మను బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ) : జనగామ మున్సిపల్ 22వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ బాల్దె కమలమ్మ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బుధవారం ఆమెకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమెతోపాటు దాదాపు 200 మంది కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పల్లా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిపారని కౌన్సిలర్ కమలమ్మ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం పగటి కల అవుతుందన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని స్పష్టమైందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పల్లా నాయకత్వంలో ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేశ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ గజ్జెల నర్సిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కరపత్రాలను పట్టించుకునే వారేరి..?

- ఎన్నికల ప్రచారంలో రోడ్డుపై పడేసిన వైనం
- పట్టించుకోని జిల్లా నాయకులు



మల్లెపురాయి గండి వద్ద కాంగ్రెస్ కరపత్రాలు

జనగామ రూరల్, నవంబర్ 1 : ఎన్నికల ప్రచారం కోసం కాంగ్రెస్ పార్టీ ముద్రించిన కరపత్రాలు రోడ్డుపై దర్శనమిస్తున్నాయి. ఆరు గ్యారంటీలపై ఆ పార్టీ నాయకులు రూపొందించిన కరపత్రాలను పట్టించుకునే వారు కరువయ్యారు. బుధవారం జనగామ మండలం పెంబర్తి, ఎల్లంల, సిద్దెంకి, పెద్దరాంచర్ల గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. పెంబర్తి, ఎల్లంలలో ఎన్నికల ప్రచారం అనంతరం అభ్యర్థితోపాటు నాయకులు సిద్దెంకి గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సిద్దెంకిలోని మల్లెపురాయి గండి వద్ద కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కరపత్రాలు రోడ్డుపై కనిపించాయి. వారంటీ లేని కాంగ్రెస్ కరపత్రాలను ఆ పార్టీ నాయకులే కింద పడేసారని పలువురు మాట్లాడుకోవడం చర్చనీయాంశమైంది. ఈ విషయం పార్టీ అభ్యర్థితోపాటు నాయకులు, ముఖ్యులకు తెలిసినా పట్టించుకోకపోవడం గమనార్హం.

## తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

దేవరుప్పుల, నవంబర్1: మండల కేంద్రానికి చెందిన కల్లుగీత కార్మికుడు గొడిశాల రాములు బుధవారం తాటి చెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోయాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు 108 వాహనంలో జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన గీత కార్మికుడికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని స్థానికులు కోరారు. ఈ విషయమై కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కారుపోతుల యాదయ్యగౌడ్ ,నాయకులు గుడిశాల మల్లేశ్, పూడుగు సందీప్, ఆకుల వెంకన్న ప్రకటన చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## కనులపండుగగా విగ్రహాల ప్రతిష్ఠాపన

కాశీబుగ్గ, నవంబర్ 1: నర్సంపేటరోడ్డులోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ దవాఖాన ప్రాంగణంలో బుధవారం సిద్ధిగణపతి, అభయాంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అలాగే, గణపతిపూజ, పుణ్యాహారతి, పంచగవ్యపాసన, నవగ్రహారాధన, సర్వతోభద్ర మండల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వైద్యులు పోలా నటరాజ్, దిడ్డి శ్రవణ్‌కుమార్, తిరుపతిరెడ్డి, ఉషారాణి, బందెల మోహన్‌రావు, రాంపెల్లి శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్ దుస్సా, మాధవి, సంధ్య, శ్రవణ్, అజిత్, రవీందర్, నవీన్, స్వప్నలత, పోలాశార్వాని, లక్ష్మీదీపక్ పాల్గొన్నారు.

## రేపటి నుంచి రేషన్ బియ్యం పంపిణీ

ఖిలావరంగల్, నవంబర్ 1: పోషక విలువలు కలిగిన బియ్యాన్ని శుక్రవారం నుంచి చౌకధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు డీఎస్‌వో చందన్‌కుమార్ తెలిపారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే లబ్ధిదారులు 912175466లో సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, THADEPALLI NAVEEN KUMAR (OLD NAME) S/O THADEPALLI ADINARAYANA SHARMA R/O H.NO. 22-8-17, BALAJI NAGAR, DOCTORS COLONY-2, WARANGAL T.S. HERE BY DECLARE THAT I HAVE CHANGED MY NAME TO THADEPALLI NAVEEN KUMAR SHARMA (NEW NAME).
NTW-974

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**PLOT FOR SALE**



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565